## బైకును ఢీకొన్న కారు.. యువకునికి తీవ్ర గాయాలు

**బంట్వారం,ఫిబ్రవరి 02 (ప్రభాతవార్త) :** అతివేగంగా వెళ్తున్న కారు బైకును ఢీకొనడంతో యువకు నికి గాయాలైన సంఘటన బంటారం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం చోటుచేసుకుంది. ఎస్సై ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి... శుక్రవారం ఉదయం మండల పరిధిలోని తొరుమామిడి గ్రామానికి చెందిన సోమవారం ప్రసాద్ తన బైక్ పై సొంత పన ులల నిమిత్తం వికారాబాద్‌కు వెళ్తున్నాడు. బంట్వారం సమీపంలోని దాబా సమీపం వద్దకు రాగానే ఎదురుగా వస్తున్నా కారు (ఏపీ09ఏఆర్0673) నెంబరు గల కారుతో అతివేగంగా వచ్చి బైకును ఢీకొంది. దీంతో బైక్ పై ప్రయానిస్తున్నా ప్రసాద్ కిందపడి స్పృహకోల్పోయాడు. విషయం గమనించిన కొందరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన పోలీసులు వెళ్లి క్షతగాత్రున్ని 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం తాండూరు జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాదుకు తరలించినట్టు ఎస్సై చెప్పారు. కారున ు ఆజాగ్రత్తగా నడిపిన డ్రైవర్ తిరుపతిరెడ్డి మద్యం మత్తులో కారు నడిపినట్లు గుర్తించామని ఆయన చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## మార్చి 18 నుంచి పదో తరగతి పరీక్షలు : డీఈవో రేణుకాదేవి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మార్చి 18వ తేది నుండి పది పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకాదేవి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18న ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు,19వ రోజున సెకండ్ లాంగ్వేజ్ హిందీ 21న రోజు థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్, 23న గణీతం ,26న సైన్స్ మొదటి పేపర్ ఫీజికల్ సైన్స్ 28న సైన్స్ సెకండ్ పేపర్ బయోలాజీకల్ సైన్స్,30న సాంఘీశాస్త్రం,1న ఓఎస్ఎస్‌సి మెయిన్ పేర్ లాంగ్వేజ్ పేపర్ 1 ఒకేషనల్ థియరీ పరీక్షలు,తేది 2న ఓఎస్ఎస్సీ మెయిన్ పేపర్ లాంగ్వేజ్ సెకండ్ పరీక్షలు జరుగుతా యని, సైన్స్ మొదటి పేపర్ అనగా ఫిజికల్ సైన్స్ ఉదయం 9 :30 నుండి 11 గంటల వరకు జరుగు తుందని,సైన్స్ సెకండ్ పేపర్ అనగా బయోలాజీకల్ సైన్స్ ఉదయం 9 :30 నుండి 11 గంటల వరకు జరుగుతుందని మిగతా అన్ని పరీక్షలు ఉదయం 9 :30 నుండి మద్యాహ్నం 12 :30 వరకు జరుగుతాయని ఈ సంవత్సరం కొత్తగా సైన్స్ సబ్జెక్టు కొరకు రెండు రోజులు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని సైన్స్ మొదటి పేపర్ ఒక రోజున రెండో పేపర్ ఒక రోజున నిర్వహించడం జరుగుతుందని ఈ విషయాన్ని విద్యార్థులు ,తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గమనించాలని డిఈవో తెలిపారు.



శామీర్‌పేట సమీపంలోని లియోనియా రిసార్టుకు జార్కండ్ ఎమ్మెల్యేలు క్యాంపు కోసం బస్సుల్లో చేరుకున్న దృశ్యం

## లియోనియా రిసార్టుకు చేరుకున్న జార్కండ్ జెఎంఎం,కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

**భారీ పోలీసు బందోబస్తు, బారీ కేడ్స్ ఏర్పాటు**
**వారి వెంట బస్సులో విచ్చేసిన రాష్ట్ర రవాణా, బిసి శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

శామీర్‌పేట సమీపంలోని లియోనియా రిసార్టుకు జార్కండ్ రాష్ట్రంకు చెందిన జెఎంఎం, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు క్యాంపు నిమిత్తం చేరుకున్నట్లు సమాచారం. నగరంలోని భేగంపేట్‌లో ఎయిర్‌పోర్టులో జార్కండ్ జెఎంఎం, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విమానం దిగి నగరం నుంచి నేరుగా నగర శివారు శామీర్‌పేట మండలంలోని బొమ్మరాసిపేట్ పరిధిలోని లియోనియా రిసార్టుకు రెండు బస్సుల్లో వారు సుమారు 43మంది చేరుకున్నట్లు సమాచారం. అయితే సుమారు 60మందికి లియోనియా రిసార్టులో వసతి సౌకర్యం కల్పించినట్లు తెలిసింది. అయితే నగరం నుంచి రాష్ట్ర రవాణా,బిసి శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ వారితో పాటు బస్సుల్లో లియోనియా రిసార్టుకు చేరుకున్నారు. దీనికి ముందుగా మల్కాజ్‌గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు కూడ కాన్వాయ్‌గా బస్సులకు ముందుగానే చేరుకున్నారు. ఆ ఎమ్మెల్యేల వెంట మరి కొందరు కాంగ్రెస్ ముఖ్య నాయకులు కూడ వారి వెంట విచ్చేసినట్లు తెలుస్తుంది. అయితే జార్కండ్ సిఎం చంపయి సోరెన్ బలపరీక్ష ఈ నెల 5వ తేదీన ఉన్నందున అదే రోజు ఉదయం 7గంటల వరకు ఇక్కడే క్యాంపులో వారు ఉండనున్నట్లు తెలుస్తుంది. ఆ తరువాత నగరానికి వెళ్లి జార్కండ్‌కు వెళ్లనున్నట్లు తెలుస్తుంది. జెఎంఎం,కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బలపరీక్ష కోసం రహస్య ప్రాంతంలో ఉంచటానికి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున వారి రక్షణ కోసం లియోనియాలో క్యాంపు ఏర్పాటు చేసినట్లు స్పష్టం అవుతుంది. ఈ సందర్భంగ శామీర్‌పేట సమీపంలోని లియోనియా రిసార్టు వద్ద జార్కండ్ ఎమ్మెల్యేల క్యాంపు ఏర్పాటు చేసినందున వారి రాక కోసం భారీ పోలీసు బందోబస్తును పోలీసులు ఏర్పాటు చేశారు. శామీర్‌పేట ఔటర్ రింగురోడ్డుకు పక్కనే కొంత దూరంలో లియోనియా ఉన్నందున జార్కండ్ ఎమ్మెల్యేలు రెండు బస్సులో కాన్వాయ్‌గా రావటంతో పోలీసులు లియోనియా వద్ద భారికేడ్స్ ఏర్పాటు చేసి పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. లియోనియాలో జార్కండ్ ఎమ్మెల్యేల క్యాంపు ఉన్నందున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావటం, జార్కండ్ జెఎంఎం, కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోసం కాంగ్రెస్ క్యాంపు రాజకీయ వసతి సౌకర్యాలు చూడటం చర్చనీయాంశంగ మారింది. ఈ నెల 5వ తేదీ వరకు మూడు రోజుల పాటు లియోనియా వద్ద హాడావిడి కొనసాగనుంది. ఇంద్రవెల్లి సభకు వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి కూడ రాత్రికి చేరుకుని జార్కండ్ ఎమ్మెల్యేలతో సమావేశం కావచ్చని కూడ రాజకీయవర్గాల నుంచి సమాచారం.



లియోనియాకు కాన్వాయ్‌ల రాక దృశ్యం

# రూపురేఖలు మారనున్న వికారాబాద్ !

- జిల్లా అభివృద్ధికి సీఎం నజర్
- కొడంగల్‌లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ
- వికారాబాద్, తాండూరులో నేషనల్ హైవేస్ కోసం స్పీకర్, బీఎంఆర్ ప్రతిపాదనలు
- పరిగి- కృష్ణ రైల్వేమార్గంపై టీఆర్ఆర్ ఫోకస్



నితిన్ గడ్కరీని కలిసి ప్రతిపాదనలు అందజేస్తున్న మనోహర్‌రెడ్డి

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** రాజధాని హైదరాబాద్‌కు కూతవెట్టు దూరాన ఉన్న వికారాబాద్ జిల్లా ఇప్పుడిప్పుడే అభివృద్ధి ఫలాలు అందుకునే దిశగా అడుగులు వేస్తోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత దశ తిరుగుతుందని భావించినా కేసీఆర్ సర్కార్ సంక్షేమ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో ఆశించిన అభివృద్ధి సాధించలేకపోయింది. ఫలితంగా విద్య, వైద్య రంగాలు సహా రహదారులు, ప్రాజెక్టులు అసంపూర్తిగానే మిగిలిపోయాయి. ఇదే రాష్ట్రంలో సిద్దిపేట, సిరిసిల్ల, గజ్వేల్ పట్టణాలు మెరిసిపోతుంటే వికారాబాద్ జిల్లా అనుకున్న స్థాయిలో పురోగతి సాధించలేకపోయిందని చెప్పేందుకు అనేక సాక్ష్యాలు సజీవంగా కనిపిస్తున్నాయి. తాండూరు, వికారాబాద్, కొడంగల్, పరిగి పట్టణాలలో ప్రధానమైన సమస్యలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో రెండు నెలల క్రితం కాంగ్రెస్ అధికారంలోకి రావడం, కొడంగల్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. వికారాబాద్ ఎమ్మెల్యే ప్రసాద్‌కుమార్ స్పీకర్ పదవిని అలంకరించడం గమనార్హం. దాంతో అందరి దృష్టి వికారాబాద్ జిల్లా వైపు మళ్లింది. రాజకీయాలను పక్కనబెట్టి అభివృద్ధికే ప్రాధాన్యత ఇవ్వాలన్న సీఎం సంకల్పం మేరకు ఎమ్మెల్యేలు టీ.రామ్మోహన్‌రెడ్డి, బుయ్యని మనోహర్‌రెడ్డి కీలకమైన పనుల ప్రతిపాదనలు సిద్ధం చేయించారు. సీఎం ప్రత్యేక చొరవతో కొడంగల్‌ను అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీగా ప్రకటించారు. ప్రత్యేకాధికారిని నియమించి 'కాడా'లో చేపట్టాల్సిన పనులకు ప్రతిపాదనలు రూపొందించారు. కొడంగల్‌లో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, యువతకు ఉపాధి కల్పించేందుకు శిక్షణ కేంద్రం తదితర అభివృద్ధి పనులు వేగమంతంగా చేపట్టనున్నారు. ఈనెల 5న సీఎం రేవంత్ సొంత నియోజకవర్గంలో పర్యటించనున్నారు. అనేక తాయిలాలు ప్రకటించే అవకాశాలు ఉన్నాయి. కొడంగల్ నుంచి తాండూరు మార్గంలో పారిశ్రామికవాడ ఏర్పాటు చేసే యోచనలో ఉన్నారు. బూత్‌పూర్ నుంచి కొడంగల్ మీదుగా కర్నాటక రాష్ట్రంలోని చించోలి వరకు నిర్మించే జాతీయ రహదారి పనులు వేగమంతం చేసేలా అధికారులతో చర్చించారు. ఈ జిల్లా పరిధిలో నాలుగు లైన్ల జాతీయ రహదారి పనులు చేపట్టవచ్చని సమాచారం. కొడంగల్ అభివృద్ధి జరిగితే దాని ప్రభావం తాండూరు, పరిగిపై చాలా ఉంటుందని భావిస్తున్నారు. ఇక ఇటీవల తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి రూ.100 కోట్ల పనులు మంజూరు చేయించడం గమనార్హం. కేవలం 50 రోజుల వ్యవధిలోనే భారీగా నిధులు తీసుకురావడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ రోడ్లు, స్కూళ్లు, మరుగుదొడ్లు వంటి మౌళిక సదుపాయాల కల్పనకు వాటిని వెచ్చించనున్నారు. అంతటితో ఆగని మనోహర్‌రెడ్డి తాండూరు నుంచి వికారాబాద్ మీదుగా మన్నెగూడ వరకు 4 లైన్ల రహదారి నిర్మాణం చేపట్టాలని కేంద్ర రహదారులశాఖ మంత్రి నితిన్‌గడ్కరీని గురువారం ఢిల్లీలో కలిశారు. స్పీకర్ ప్రసాద్ ఆదేశాల మేరకు మోమిన్‌పేట మీదుగా సదాశివపేట వరకు జాతీయ రహదారి ప్రతిపాదనలను అధికారులు అందజేశారు. తాండూరు నుంచి మోమిన్‌పేట వరకు ఫోన్‌లైన్ నిర్మించాలని గడ్కరీకి ఇచ్చిన ప్రతిపాదనల మేరకు త్వరలో నిధులు మంజూరు అవుతాయని ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకు సహకారం అందజేసిన సీఎం, స్పీకర్, మంత్రి కోమటిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ రహదారులు చాలా ఏళ్లుగా దుస్థితికి చేరిన విషయం తెలిసిందే. 2015 వికారాబాద్ నుంచి తాండూరు రహదారిని డబ్లింగ్ చేసేందుకు రూ.55 కోట్లు మంజూరు చేసినా 50 శాతం కూడా పనులు చేపట్టలేకపోయారు. కాంట్రాక్టర్లకు బిల్లులు సరిగ్గా చెల్లించనందున పనులు మధ్యలోనే నిలిపివేశారు. పలుమార్లు అప్పటి మంత్రులు మహేందర్‌రెడ్డి, సబితారెడ్డి అధికారులను ఆదేశించినా ప్రభుత్వం నుంచి బిల్లులు రానందున కాంట్రాక్టర్లు విముఖత చూపించారు. దాంతో అరకొరగా వేసిన రోడ్డుపై ప్రయాణం సాఫీగా సాగడం లేదు. అయితే, మార్గమధ్యలో మూడు వంతెనలు మాత్రం పూర్తి చేయడం ఊరటనిస్తోంది. ధారూరు నుంచి రాస్నం మార్గంలో ఇంకా వంతెన పనులు అసంపూర్తిగా ఉన్నాయి. తాండూరులో బైపాస్ పనులు ఇంకా 30 శాతం చేపట్టాల్సి ఉంది. నిధులు లేక పనులు ఆగిపోయాయి. యాలాల వద్ద శివసాగర్ ప్రాజెక్టు 20 ఏళ్లుగా ముందుకు సాగడం లేదు. ప్రాజెక్టు పూర్తి చేస్తామని అప్పట్లో హరీష్‌రావు పలుమార్లు ప్రకటించినా ఫలితం లేకపోయింది.

కాగ్నాపై చెక్‌డ్యామ్‌ల నిర్మాణం కూడా అసంపూర్తిగానే మిగిలిపోయింది. జుంటుపల్లి, కోటపల్లి సాగునీటి ప్రాజెక్టులు నీరసించిపోయాయి. ఈ ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యేలు తెలిపారు. పరిగి నియోజకవర్గం మీదుగా కృష్ణ వేళ్లే రైల్వే మార్గం పూర్తి చేయించేందుకు ఎమ్మెల్యే టీ.రామ్మోహన్‌రెడ్డి నడుం బిగించారు. తన చిరకాల స్వప్నమైన రైల్వే ప్రాజెక్టు, కృష్ణా జలాల సాధన కోసం ఆయన ప్రత్యేక దృష్టి సారించఅరు. రైల్వేలైన్ కోసం కేంద్రమంత్రిని మరోసారితో భేటీ కానున్నారు. విద్యాభివృద్ధి కోసం సీఎంను కలువనున్నారని తెలిసింది. ఏది ఏమైనా జిల్లాలో ఈ నలుగురి సమిష్టి కృషితో రానున్న ఐదేళ్లలో వికారాబాద్ రూపురేఖలు మారతాయని ప్రజలు విశ్వసిస్తున్నారు.

# బిఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశంలో ప్రోటోకాల్ రగడ



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

- బిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణయ్యకు అవమానం
- వేదిక పై నుంచి కిందికి పంపిన పార్టీ శ్రేణులు
- ముఖ్యతిథిగా హాజరైన మాజీ మంత్రి,బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి

**వికారాబాద్,ఫిబ్రవరి 02, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో జరిగిన బిఆర్ఎస్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ప్రోటోకాల్ రగడ నెలకొంది. సమావేశం ప్రారంభంలో ముఖ్యతిథి సమక్షంలో పార్టీ శ్రేణులు ఒకరిపై మరొకరు వాగ్వివాదానికి దిగారు. బిఆర్ టియు జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణయ్య ను వేదిక పై నుంచి కిందకు పంపించి అవమాన పరిచారు. దీంతో పార్టీ సమావేశం రసభాసగా కొనసాగింది. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గౌలికార్ ఫంక్షన్ హాల్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ అధ్యక్షతన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ముఖ్యతిథిగా హాజరయ్యారు. సమావేశం మొదలవగానే ప్రోటోకాల్ రగడ రాజుకుంది. బిఆర్ఎస్ పార్టీ అ ుబంధ సంస్థ అయిన బీఆర్‌టీయు జిల్లా అధ్యక్షులు బి.కృష్ణయ్య ు వేదికపై నుంచి కిందికి దించాలని, గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా కృష్ణయ్య పని చేశారని కొందరు పార్టీ శ్రేణులు పట్టుబట్టారు. దీంతో కృష్ణయ్య ు స్టేజిపై ుంచి దింపేసి సమావేశము నుంచి వెళ్ళగొట్టారు. దీంతో సమావేశం కాసేపు రసాభసగా మారింది. దీంతో ముఖ్యతిథి కల్పించుకుని కార్యకర్తల ను శాంతింప జేసి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీకి కార్యకర్తలు పట్టుకొమ్మలని, పార్టీ మనుగడ సాధించాలంటే కార్యకర్తల పాత్ర కీలకమన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తల నాయకుల సమన్వయ లోపం తోనే అధికారం చేజార్చుకోవడం జరిగిందన్నారు. ఎంపీ ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి ఎంపీ రంజిత్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని సూచించారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో, కుట్రలతో గెలుపొందిదని, కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను నెరవేర్చకపోతే ప్రతి నాయకుడు ప్రజలకు హామీలను గుర్తు చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టింది తెలంగాణ ఏర్పాటు కోసమని, నీళ్లు, నిధులు నియామకాలు ప్రజలకు చేరవేసేందుకని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ 17 సంవత్సరాలు సుదీర్ఘంగా పోరాడి తెలంగాణ సాధించారని, ప్రజలందరినీ ఏకదాటిపైకి తీసుకువచ్చిన ఘనత కేసిఆర్‌కు దక్కిందన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని, కార్యకర్తలను, పార్టీ నాయకులను, పార్టీని పట్టించుకోవడంలో కొంత లోపం కనిపించిందని తెలిపారు. సంక్షేమ పథకాలు ఆన్లైన్ చేసి మధ్యవర్తికి ఒక్క రూపాయి లేకుండా చేస్తే ప్రజలు బిఆర్ఎస్ ను ఓడగొట్టారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ధర్మయుద్ధం చేసి గెలవలేదని, అబద్ధాలు ప్రచారం చేస్తూ సోషల్ మీడియాను అడ్డుపెట్టుకొని గెలిచిందని విమర్శించారు. 100 రోజుల్లో కాంగ్రెస్ పార్టీ చెప్పిన హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీపై యుద్ధానికి సిద్ధమని ధ్వజమెత్తారు. ప్రజలకు రైతు భరోసా కింద రూ.15 వేలు ఇస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికీ రైతుబంధు చెల్లించలేని స్థితిలో ఉన్నారని విమర్శించారు. రెండు లక్షల రుణమాఫీ ఎప్పుడు చేస్తారోనని రైతులు ఎదురుచూస్తున్నారని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండగట్టాలంటే ఎంపీ ఎన్నికల్లో ఎంపీ సీట్లను బీఆర్ఎస్ కైవసం చేసుకోవాలని, చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డినిమల్లి గెలిపించుకోవాలని కార్యకర్తలకు సూచించారు. బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ. ఎంపీ ఎన్నికల్లో చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకునే దిశగా అడుగులు వేస్తామని తెలిపారు. నాయకుల ు గ్రూపులు లేకుండా సమన్వయపరుస్తూ ముందుకు సాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ విజయ్‌కుమార్, టీఎస్ ఈడబ్ల్యూ ఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్‌గౌడ్, వికారాబాద్ ఎంపీపీ చంద్రకళ, కౌన్సిలర్ అనంత్‌రెడ్డి, సురేశ్, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కుటుంబంలా మల్లారెడ్డి కుటుంబానికి కూడ పదవులా..?

**టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

మాజీ సిఎం, ప్రతిపక్షనా యకులు కెసిఆర్ కుటుంబం లాగ మాజీ మంత్రి, ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి కూడ తన కుటుంబంలోనూ పదవులు కావా లని కలలు కంటున్నారని టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యా దవ్ ఎద్దేవా చేశారు. దిగజా రుడు మాటలతో మేడ్చల్ నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టడా నికి, భూకబ్జాల నుంచి, అవినీతి నుంచి తప్పించుకోవటానికే త్వరలోనే సిఎం రేవంత్‌రెడ్డిని కలుస్తానని మల్లారెడ్డి చెబుతున్నారని, కలిస్తే తప్పేంటి అని అనటం శోచనీయమని ఆయన విమర్శించారు. శుక్రవారం ఆయన జిల్లా విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రభుత్వ భూము లు, పేదల భూములు ఆక్రమించుకుంటున్నారని కళాశాలలు, యూ నివర్సిటీలు నిర్మించుకున్నారని, వాటి నుంచి బయటపడటానికే సిఎం రేవంత్‌రెడ్డిని కలుస్తానని ఆయన అంటున్నారని ఆయన ఆరోపించారు. మల్లారెడ్డి కుమారున్ని ఎంపి అభ్యర్థిగా నిలబెట్టాలని ఊహించటం దారు ణమన్నారు. మల్కాజ్‌గిరి ఎంపి నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవంతులు అని మల్లారెడ్డి మాటలు ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరని ఆయన విమర్శించారు. ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ఓటమి తప్పదని అన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి వద్ద మెప్పు పొందటానికి తాను సిఎం రేవంత్‌రెడ్డిని కలుస్తానని అంటున్నారని ఆయన విమర్శించారు. కీసర దేవస్థానం ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తుంది తప్ప ఎమ్మెల్యే హోదాలో ఉన్న వారు అథితి మాత్రమేనని తోటకూర వజ్రేశ్‌యాదవ్ గుర్తు చేశారు.



# దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన వ్యక్తి మోడీ

## మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

**షాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :**

దేశ ఖ్యాతి, పేరుప్రతిష్టలను ప్రపంచానికి చాటిన వ్యక్తి ప్రధాని నరేంద్రమోడీ అని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలోని ఆన్‌మోల్ గార్డెన్‌లో బూత్‌స్థాయి నాయకులు, శక్తికేంద్ర ఇంచార్జీలతో సమా వేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 సంవత్సరాల రామమందిర నిర్మాణం సమస్యను చాకచక్యంగా పరిష్కరించి గత నెల 22వ తేదిన ప్రపంచంలోని 150దేశాల్లో రామనామ స్మరణతో మార్మోగించారన్నారు. దేశంలో ఆర్టికల్ 370 రద్దుచేసి, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేశారన్నారు. గత ఎన్నికల సమయంలో కేసీఆర్, కేటీఆ ర్‌లను రాజకీయంగా బొంద పెట్టాలనే ఉద్దేశ్య ంతో తెలంగాణ ప్రజ లు కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. కొన్ని బూత్‌లకు ఉధ్యక్షులు లేరని, బలహీనంగా ఉన్న భూతులను గుర్తించి ప్రత్యేక శ్రద్దతో పార్టీ అభివృద్దికి కృషి చేయాలన్నారు. చందన్‌వెల్లి, సీతారాంపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ, దేవాలయ భూములను బలవంతంగా లాక్కొని కేటీఆర్ సిరిసిల్ల, సిద్దిపేట్‌లను అభివృద్ధి చేసుకున్నారన్నారు. మోడీని హిందువులతో పాటు, ముస్లీంలు, క్రిస్టియన్ ఎంతో ఆదరిస్తున్నారని, మరోసారి కేంద్రంలో మోడీనే ప్రధాని కావడం ఖాయమన్నారు.అన్ని వర్గాల ప్రజలు మోడీనే కొరుకుంటున్నారన్నారు. దేశంలో 60శాతం ప్రజలు మోడీనే కొరుకుంటున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ టికెట్ ఇచ్చినా, ఇవ్వకున్నా పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు తీసుకెళా ల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స ్వచ్ఛ భారత్ సెల్ రాష్ట్ర కనీ ్వనర్ రాము, మండల పార్టీ అధ్యక్షులు కిరణ్, నాయకులు రవీందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మాణెయ్య, నారాయణ, విష్ణు వర్ధన్‌రెడ్డి, గోపాల్, మహేందర్, సత్యం, మహేష్, హరీష్, జనార్దన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నర్సింలు, రాఘవేందర్, శ్రీధర్, పవన్ ఉన్నారు.

# హెల్మెట్ లేని ప్రయాణం.. యమలోకానికి సోపానం

**ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి**
**వికారాబాద్ జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి**



ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎస్పీ

**తాండూరు, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** "హెల్మెట్ లేని ప్రయాణం.. యమలోకానికి సోపానం" అని వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. 35వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా శుక్రవారం తాండూరు పట్టణంలోని ఇందిరాచౌక్‌లో పోలీ సుశాఖ ఆద్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివా రణ ప్రతి ఒక్కరి బాధ్యత అంటూ ప్రమాణం చేయిం చారు. అనంతరం హెల్మెట్ లేని వాహనదారులను, ఆటో డ్రైవర్లను ఆపి గులాబి పూలు అందించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్పీ సూచించారు. ఈ సం దర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, రోడ్డు ప్రమాదాలను అరికట్టి విలువైన ప్రాణాలను కాపాడుకుందామని ఉద్బోదించారు. వాహనాల వేగం, ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన లేకపోవడం వల్ల అనునిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి గంటకు సుమారు 20మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. మానవ తప్పిదాల వల్లనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, దానివల్ల విలువైన ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని అన్నారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనాలను నడిపించరాదని సూచించారు. దానివల్ల వేగ నియంత్రణ సాధ్యం కాదని, ప్రమాదాలకు దారి తీస్తుందని హెచ్చరించారు. 18 ఏళ్ల లోపు వారికి వాహనాలను ఇవ్వరాదని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులదే బాధ్యత అన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ కలిగివున్న వారే వాహనాలను నడిపించాలని తెలిపారు. వాహనాలు నడిపే సమయంలో సెల్‌ఫోన్ మాట్లాడరాదని సూచించారు. దానివల్ల ఏకాగ్రత దెబ్బతింటుందన్నారు. వాహనాలను మితిమీరిన వేగంతో నడుపరాదని తెలిపారు. ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను ధరించాలని, విలువై ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. డిఎస్పీ శేఖర్‌గౌడ్, సిఐ సంతోష్‌కుమార్, అశోక్‌కుమార్, ఆర్టీసి డిపో మేనేజర్ సమత, ఎంవిఐ లావణ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, స్థానిక ప్రజా ప్రతినిధులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

**చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలపై ఉక్కుపాదం : ఎస్పీ**

జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠినంగా వ్యవహరించనున్నట్లు జిల్లా ఎస్పీ కొటిరెడ్డి తెలిపారు. స్థానిక పోలీస్టేషన్‌లో ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో ప్రధానంగా గంజాయి, ఇసుక అక్రమ రవాణ, రేషన్ బియ్యం అక్రమ తరలింపుపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగిందని తెలిపారు. గత ఏడాది గంజాయి రవాణాపై 12కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇసుక అక్రమ రవాణాపై రెవెన్యూ, మైన్స్ అధికారులతో చర్చించడం జరిగిందని, అక్రమ రవాణా దారులపై కేసులు నమోదు చేస్తున్నట్లు వివరించారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై ఆ శాఖ అధికారులతో మాట్లాడటం జరిగిందని తెలిపారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిదంగా పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేకంగా ట్రాఫిక్ పోలీస్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, సిబ్బంది కోరత కారణంగా కొంత ఇబ్బందులు తప్పడం లేదన్నారు. త్వరలో సిబ్బందిని ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పునరుద్దరణకు చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ప్రభకర్

## గ్రామల అభివృద్ధిలో సర్పంచులె కీలకం

**-గత ప్రభుత్వ విధానంతో అప్పులో సర్పంచులు : ఎంపీపీ**

**బంట్వారం,ఫిబ్రవరి 02 (ప్రభాతవార్త) :** గ్రామాల అభివృద్ధిలో సర్పంచులె కీలకమని ఎంపీపీ ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌ల పదవీకాలం పూర్తి కావడంతో వారిని ఆయన అధ్యక్షతన శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... గతంలో ప్రభుత్వ విధానం వల్లనే సర్పంచులు అప్పుల పాలైనారని ఆయన చెప్పారు. దీంతో చాలా మంది సర్పంచులు ఇప్పటికీ అప్పుల లో ఉన్నారని తెలియజేశారు. అయితే ఐదేళ్ల కాలంలో సర్పంచులు గ్రామాలన ు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా అభివృద్ధి చేశారని, అభివృద్ధి పన ులకు తమ సొంత డబ్బుల ు వెచ్చించి, అభివృద్ధి చేశారని తెలియజేశారు. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం, తాగునీటి సౌకర్యానికి ఎలాంటి కొదవ లేకుండా, వీధి దీపాలు ఏర్పాటల్లలో నిర్లక్ష్యం లేకుండా చురుకుగా పాల్గొని సర్పంచులు పనిచేశారని చెప్పారు. అయితే గత ప్రభుత్వం నిధుల ు సక్రమంగా ఇవ్వకపోవడంతో నేటికీ సర్పంచులు అప్పులలో ఉన్నారని వాటిని ఈ ప్రభుత్వంలో అయినా నిధులు విడుదల చేసి, వారికి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఇందుకు తన వంతుగా స్థానిక ఎమ్మెల్యే, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో సర్పంచ్‌ల సమస్యల ను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామాలు మరింత అభివృద్ధి చెందాల్సి న అవసరం ఉందని ఇందుకు మరిన్ని నిధుల ు తెచ్చేలా తనవంతుగా పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో బాలయ్య, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి ఆయా గ్రామాల సర్పంచులు లావణ్య, స్ఫూర్తి, వెంకటమ్మ, బి. నర్సి ంలు తలారి నర్సి ంలు, గోవింద్ రెడ్డి, బలవంత్ రెడ్డి, ఎంపీటీసీలు శ్రీకాంత్ రెడ్డి, ఎంపీవో విజయ్‌కుమార్, కార్యదర్శులు స్వప్న, ఆరిఫ్ అరుణజ్యోతి, గోపాల్, శేఖర్, వెంకటరెడ్డి, లక్ష్మి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యాధికారులు సమయపాలన పాటించాలి.

**చేవెళ్ల,ఫిబ్రవరి 2 ప్రభాతవార్త :** వైదాధికారులు సమయపాలన పాటించాలని లేదంటే కఠిన చర్యలు తప్పవని డిఎంఅండ్‌హెచ్‌వో వెంకటేశ్వర్‌రావు,డిసిహెచ్‌ఎస్ రాజు అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు.అనంతరం ఓపి రిజిస్టర్,హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వైద్యులు సమయపాలన పాటించి రోగులకు సరైన వైద్యం అందించాలన్నారు. వైద్యుల కొరత ఉన్నది వాస్తవమేనని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో 428 మంది నూతన స్టాఫ్ నర్సులను కేటాయించడం జరిగిందన్నారు.వీరు త్వరలో వెబ్ ఆప్షన్ పూర్తిచేసుకుని విధుల్లో చేరుతారని తెలిపారు. తప్పని సరిగా 24 గంటలు ఆసుపత్రిలో అందుబాటులో ఉండాలన్నారు. సమయపాలన పాటించని వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌వో దామోదర్, సూపరింటెండెంట్ సోమశేఖర్, సీనియర్ వైద్యులు లక్ష్మికాంత్‌రెడ్డి తదితరులున్నారు.


## బీఆర్ఎస్ మున్సిపల్ బీసీ సెల్ కార్యవర్గం నియామకం



నియామకపత్రం అందజేస్తున్న మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ బీసీ సెల్ అధ్యక్షులుగా సార మురళీగౌడ్ నియమితులయ్యారు. ఈమేరకు మున్సిపల్ పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ బీసీ సెల్ నూతన కార్యవర్గాన్ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ బీసీ సెల్ అధ్యక్షులుగా మురళీగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బర్ల రాములు, ఉపాధ్యక్షులుగా సార నంబియార్‌గౌడ్, ప్రధానకార్యదర్శిగా దయ్యాల కుమార్, కార్యదర్శులుగా బిట్ల మల్లేశ్, నర్ర పోచయ్య, బోగ అర్జున్, ఆముద బాల్‌రాజ్, పొట్లచెరువు నారాయణ, టి.వెంకటేశ్‌గౌడ్, పాముల శ్రీరాములు, సొల్తి రమేశ్, కోశాధికారిగా ఎ.నందగోపాల్‌లను నియమించారు. 11వ వార్డు బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులుగా గడ్డం శ్రీనివాస్, 15వ వార్డు అధ్యక్షులుగా సార అరవింద్‌గౌడ్, 18వ వార్డు అధ్యక్షులుగా కుతాడి సతీష్‌లను నియమించినట్లు మున్సిపల్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ ప్రధానకార్యదర్శి బర్ల హరిశంకర్, బబ్బురి శ్రీనివాస్, నగేశ్, శ్రీనివాస్‌గౌడ్, పోచయ్య, నర్సిర్గరావు తదితరులు పాల్గొన్నారు.

## సీఐ గోవర్ధనగిరికి మాలమహానాడు సన్మానం



ఘట్‌కేసర్ సీఐ గోవర్ధనగిరిని సన్మానిస్తున్న మాలమహానడు నాయకులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సిఐగా బాధ్యతలు చేపట్టిన జి.గోవర్ధనగిరిని మాలమహానాడు నాయకులు కలిశారు. పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం మాలమహానాడు నాయకులు సీఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సనా ్మనించారు. ఈకార్యక్రమంలో జాతీయ మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు చిప్పల నర్సి ంగ్‌రావు, మేడ్చల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం మహేశ్, ఉపాధ్యక్షులు పడిగెం అంజనేయులు, ఘట్‌కేసర్ మండల ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళీమోహన్, ఎజ్జల రఘు, పడిగెం ప్రవీణ్, కొప్పుల యాదగిరి, గుమ్మడి ధనంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలకవర్గాన్ని సన్మానించిన గ్రామస్థులు

**మర్కుక్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):** గ్రామ పంచాయతీ సర్పంచ్‌ల, పాలకవర్గం పదవీ కాలం ముగియడంతో మండల పరిధి లోని అంగడికిష్టా పూర్ గ్రామ పాలకవర్గాన్ని శుక్రవారం గ్రామస్తులు, మాజీ సర్పంచ్ రాములుగౌడ్ ఆధ్వర్యంలో సన్మా నించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి గోలి నరేందర్, మాజీ సర్పంచ్ రాములుగౌడ్‌లు మాట్లాడుతూ ప్రస్తుతం పనిచేసిన పాలకవర్గం గ్రామాన్ని అన్ని విధాలుగా ఎంతో అభివృద్ధి చేశారని అభినందించారు. భవిష్యత్తులో పదవి ఉన్నా లేకున్నా గ్రామ అభివృద్ధి కోసం కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో జరిగిన టిఎన్‌జిఓస్ జిల్లా అత్యవసర సమావేశం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా టిఎన్‌జిఓస్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ నెల 7వ తేదీన జిల్లా టిఎన్‌జిఓస్ డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఉన్నందున టిఎన్‌జిఓస్ నాయకులు సమావేశమయ్యారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు రవిప్రకాశ్ అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ నెల 7వ తేదీన కలెక్టరేట్‌లో టిఎన్‌జిఓస్ డైరీ, క్యాలండర్

### ఈ నెల 7న డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ

ఆవిష్కరణ కార్యక్రమం ఉన్నందున ఉద్యోగులు అందరు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్ కోరారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిలుగ రాష్ట్ర మంత్రులు డి.శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, టిజెఎసి చైర్మన్ కోదండరామ్, టిఎన్‌జిఓస్ సెంట్రల్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్లు అభిషేక్ ఆగస్త్య, విజయేందర్‌రెడ్డిలు విచ్చేస్తున్నట్లు ఆయన తెలిపారు. దీనికి సంబంధించి జిల్లా ఉద్యోగులందరు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు రవిప్రకాశ్ సూచించారు. జిల్లాకు సంబంధించి అన్ని కమిటీల వారు, జిల్లా కార్యవర్గం అందరు కూడ చురుకుగా పాల్గొని సహకరించాలని ఆయన కోరారు. దీనిలో కేంద్ర సంఘం ఇసి సభ్యులు పి.ఈశ్వర్, జిల్లా కమిటీ నుంచి శశికాంత్, భరత్‌కుమార్, శామ్యూల్‌పాల్, గిరికాంత్, రవిచంద్ర, హరియాదవ్, చంద్, రజిని, కొండల్‌రావు,సురేశ్, అనిల్‌కుమార్, కార్తిక్, అన్నపూర్ణ,సత్య జ్యోతి, రాంచందర్, వేణుగోపాల్, అరుణ, శ్రీనివాస్, రవికుమార్, మాణిక్యం, అనిత, సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్, పూలే ఆశయాలకు నిరంతరం కృషి

**షాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్, పూలే ఆశయాలకు నిరంతరం కృషి చేస్తానని అంబేద్కర్, పూలే అవార్డు గ్రహీత నారాయణదాస్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఆవరణలో సావిత్రిబాయిపూలే విగ్రహానికి భూమిపూజ చేశారు.అనంతరం 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను అందజేశారు. ఈకార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీవాచ్చ, పాఠశాల కమిటీ చైర్మెన్ గూడూర్ శ్రీనివాస్, నాయకులు కృష్ణ, జంగయ్య, శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## జాతీయ ఉత్తమ పారిశుద్ధ్య కార్మికురాలు లక్ష్మీకి సన్మానం



లక్ష్మిని సన్మానిస్తున్న ఎంపీపీ తదితరులు

**కొడంగల్,ఫిబ్రవరి 2ప్రభాతవార్త** కొడంగల్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామపంచాయతీ కార్మికురాలు లక్ష్మిని ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్,కాంగ్రేస్ మండల పార్టీ అద్యక్షులు నందారం ప్రశాంత్,పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,హస్నాబాద్ సర్పంచ్ బి.పకీరప్పలు సన్మానించారు.జాతీయ స్థాయి ఉత్తమ పారిశుద్ధ్య కార్మికురాలిగా దేశ ప్రధాని నరేంద్రమోదీ చేతుల మాదుగా ఇటీవలే ఆవార్డు అందున్నారు.ఈ క్రమంలో శుక్రవారం స్దానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఉత్తమ పారిశుద్ధ్య కార్మికురాలిగా ఆవార్డు అందుకున్న లక్ష్మిని పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## ట్రాఫిక్ నిబంధనలతో రోడ్డు ప్రమాదాల నివారణ

**చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సైదులు**

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** ట్రాఫిక్ రూల్స్ పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చునని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సైదులు అన్నారు. జాతీయ రోడ్డు భద్రతామాసోత్స వాలలో భాగంగా శంకర్‌పల్లి ప్రధాన చౌరస్తాలో ట్రాఫిక్ అవేర్‌నెస్, ఎన్‌ఫోర్స్ మెంట్ డ్రైవ్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు సూచనలు చేశారు. సీట్‌బెల్టు నిబంధనల ఉల్లంఘన మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నాలుగు చక్రాల వాహనాలు నడిపేవారు ఖచ్చితంగా సీట్ బెల్టు పెట్టుకోవాలని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ప్రాణ నష్టం కాకుండా సీట్ బెల్టు కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా షాపింగ్ మాల్స్ వద్ద అవేర్‌నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. దీనిలో భాగంగా షాపింగ్ మాల్స్ వద్ద యజమానులు కస్టమర్స్ కోసం ఖచ్చితంగా పార్కింగ్ స్థలం కేటాయించాలని అన్నారు. కేటాయించిన పార్కింగ్ స్థలం వద్ద మాత్రమే కస్టమర్లు తమ వాహనాలను పార్కింగ్ చేయాలని అన్నారు. ప్రధాన రహదారిపై ఎవరూ పార్కింగ్ చేయరాదని, రెగ్యులర్‌గా తిరిగి ప్రయాణీకులకు, వాహనదారులకు ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ పోస్ ద్వారా ఎరువులు విక్రయించాలి

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 2 ప్రభాతవార్త:** రైతులకు ఎరువులను ఈ పోస్ ద్వారా విక్రయించాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారిణి ఎస్.గీతారెడ్డి అన్నారు. శంకర్‌పల్లి మండలంలోని పలు ఎరువుల దుకాణాలను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఎరువుల నిల్వలు, బిల్ బుక్‌లు, స్టాక్ రిజిష్టర్లను సమగ్రంగా పరిశీలించారు. అలాగే ఈ పోస్ మిషన్ ద్వారా ఎరువులను విక్రయించాలని సూచించారు. లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె ఎరువుల దుకాణాల యజమానులను హెచ్చరించారు. ఈ తనిఖీలో మండల వ్యవసాయాధికారి పి.సురేష్‌బాబు కూడా పాల్గొన్నారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంచుకోవాలి



ఏయూలో లీడర్‌షిప్ ఎక్సలెన్స్ ఇన్ ఇన్వెష్టిచర్‌లో పాల్గొన్న అధ్యాపకులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో శుక్రవారం లీడర్‌షిప్ ఎక్సలెన్స్ ఇన్ ఇన్వెస్టిచర్ కార్య క్రమం నిర్వహించారు. ఏయూ కంప్యూటర్ సైన్స్, ఇంజనీరింగ్ విభాగం ఇన్వెస్టిచర్ సెర్మనీ ఏర్పాటు చేయగా క్లబ్‌లో విద్యార్థి నాయకులను వివిధ స్థానాలకు గుర్తించి, నియమించే ప్రతిష్టాత్మక కార్యక్రమం ఏర్పాటు చేశారు. డీన్ డాక్టర్ విజయ్‌కుమార్ జ్యోతిప్రజ్వలన చేసి ఆవిష్కరించగా విభాగాధిపతి విష్ణుమూర్తి స్వాగతం పలికారు. వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రమాణ స్వీకారం తర్వాత కొత్తగా నియమితులైన క్లబ్ అధ్యక్షులను స్వాగతించారు. ప్రతిఅధ్యక్షులు బాధ్యతల అధికారిక పెట్టుబడి ప్రతీకగా బ్యాడ్జ్ వేడుక జరిగింది. విద్యార్థులకు డీన్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**మర్కుక్, ఫిబ్రవరి 2 (ప్రభాతవార్త):** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కలిగివుండాలని ఎస్ఐ శంకర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వర్ధరాజ్‌పూర్ సమీపంలో వాహనాల తనిఖీ నిర్వహించి వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు సురక్షిత ప్రయా ణం ద్వారా క్షేమంగా గమ్యం చేరాలంటే ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనదారులు వాహన పత్రాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలన్నారు. మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వాహనదారులకు పూలు అందజేసి హెల్మెట్ వాడాలని సూచించారు.

## లడ్డూ, పులిహోర విక్రయాలకు వేలం

**హుస్నాబాద్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** మండలంలోని పొట్లపల్లిలో గల శ్రీరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో లడ్డూ, పులిహోర ప్రసాద విక్ర యాలకు 16 లక్షల 1 వెయ్యి రూపాయలకు టెండర్ వేసి పోగులేటి అనిత దక్కించుకున్నట్లు ఆలయ ఈవో కిషన్‌రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో టెండర్‌వేలంలో దేవాదాయ,ధర్మాధాయ సిద్దిపేట డివిజన్ పరిశీలకులు రంగారావుతో పాటు ఆలయ సిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నట్లు తెలిపారు.ఇక వ్యయ టెండర్లలో వైట్ పేడల్స్‌కు రూ 2లక్షల 33వేలు వీరబ్రహ్మచారికి,పూల అలంకరణకు రూ35వేలు చెప్యాల శ్రీధర్,ఎలక్ట్రికల్ డెకరేషన్‌కు ఎండి అయూబ్‌పాషాకు, 1లక్ష 30వేలు,టెంటు సామాగ్రికి రూ49వేలు,రంగులు సున్నాలకు 1లక్ష59వేలు చంద్రయ్యలకు ఇవ్వాల్సి ఉందని మిగతా టెండర్లను ఈనెల 6వ తేదీన మంగళవారం రోజున నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

## ప్రారంభమైన ప్రత్యేక అధికారుల పాలన

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** గ్రామల్లో సర్పంచ్‌ల పదవికాలం జనవరి 31న పూర్తి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పాలన అధికారులను నియమించింది.దీంతో శుక్రవారం గ్రామ పంచాయితీల్లో ప్రత్యేక అధికారులపాలన ప్రారంభమయ్యింది. ఇటీవల ప్రభుత్వం గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులను మండలాల్లో అన్ని గ్రామాలకు ఒక్కో ప్రత్యేక పాలన అధికారులను నియమిస్తున్నట్లు ప్రకటించింది.కాగా వారిని మార్చి గెజిటెడ్ అధికారులను మాత్రమే ప్రత్యేక పాలన అధికారులుగా నిమిస్తున్నట్లు ఉత్తర్వులు జారి చేసింది. ఒక్కో గెజిటెడ్ అధికారికి ఒకటి లేదా రెండు గ్రామల చొప్పున ప్రత్యేక పాలన అధికారులుగ నియమించింది. ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు, ముకునూరు గ్రామలకు ఎంపిడిఓ వెంకటమ్మ, దండుమైలారం, నెర్రపల్లి గ్రామలకు తహసీల్దార్ అన్వర్, పోల్కంపల్లి, నాగన్‌పల్లి గ్రామలకు ఎంపిఓ లక్పతి నాయక్, ఉప్పరిగూడ, పోచారం గ్రామలకు పంచాయితీ రాజ్ ఏఈ ఇంద్రసేనా రెడ్డి, ఎలిమినేడు, తులేకలాన్ గ్రామాలకు నయాబ్ తహసీల్దార్ శ్రీనివాస్, చర్లపటేల్‌గూడ గ్రామానికి సిడిపిఓ శాంతిశ్రీ, కర్ణంగూడ గ్రామానికి ఏఈ గ్రిడ్ అనిరుధ్ రెడ్డి, కప్పపహడ్ ఎంఏవో వరప్రసాద్ రెడ్డి, తుర్కగూడ ఏఈ గ్రిడ్ ప్రనీత్ అధికారులను నియమించింది. ఈమేరకు ప్రత్యేక పాలన అధికారులు భాధ్యతలు స్వీకరించారు.

## కరాటే శిక్షణ ఆత్మరక్షణ

**-ప్రయాంక పాఠశాల ప్రిన్సిపాల్ బానుబాబు గౌడ్**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** విద్యార్థినులకు చదువులు ఒక్కటే సరిపోవు..వారికి ఆత్మరక్షణకు కరాటే లాంటి ప్రత్యేక డిఫేన్స్ ఎంతో అవసరమని ప్రయాంక పాఠశాల ప్రిన్సిపాల్ బానుబాబు గౌడ్ అన్నారు. ప్రియాంక పాఠశాల యాజమాన్యం విద్యార్థినులకు ఆత్మస్థైర్యాన్ని నింపైందుకు గ్రాండ్ మాస్టర్ మంకాల కరుణాకర్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ ఇప్పిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బానుబాబు గౌడ్ విద్యార్థినులను ప్రోత్సహిస్తూ నాన్‌చాక్‌లను అందజేశారు.

## ఉపాధి హామీ పథకంతో వలసలు తగ్గాయి

**- జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్**

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** మహాత్మగాంధి ఉపాధి హామీ పథకంలో గ్రామాల్లో వలసలు తగ్గాయని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్ అన్నరు. మహాత్మగాంధి ఉపాధి హామీ పథకం చట్టంగా పార్లమెంటులో ఆమోదం పొంది చట్టంగా రూపొందిన ఫిబ్రవరి 2ను పురస్కరించుకోని ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో ఉపాధి కూలీలతో కలిసి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి ప్రభాకర్ కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ చట్టం ద్వార కూలీలకు పని కోరే హక్కు కల్పిచారిని అడిగిన వెంటనే వీరికి పని కల్పించడం జరుగుతుందన్నారు. చెరువులు కుంటల్లో పూడిక తీత, ఫాంపాండ్స్, కుంట కట్టల నిర్మాణంలో నీటి నిల్వ చేసుకోని సాగు విస్తీర్ణాన్ని పెంచుకుంటున్నామని అయన తెలిపారు. ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకంపై కూలీలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపిడి సక్రియా నాయక్, ఏపిఓ తిరుపతాచారి, ఈసీ రవికుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ యాదగిరి తదితరులున్నారు.

## మనిషి నిత్య జీవితంలో గణితం ఒక భాగం : ఎంఇవో

**కొండపాక, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త**

గణితం మనిషి నిత్య జీవితంలో ఒక భాగమని మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్ర వారం కొండపాక బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం విఠల్‌నాయక్ ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత పరిజ్ఞానం పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణితంలో ప్రతిభ కలిగి ఉన్నవారు అన్ని రంగల్లో ముందుం టారన్నారు. ఈ రోజు ఈ పోటీ పరీక్షలో పాల్గొనే విద్యార్థులందరు మండల స్థాయిలో ఉత్తములేని తెలి పారు. మనం చదిదే చదువు తల్లిదండ్రులు గర్వ పడే విధంగా ఉండాలని సూచించారు. కార్యక్రమం లో కొండపాక బాలికల ఉన్నత పాఠశాల విద్యా ర్థిలు మొదటి స్థానంలో వి. జాహ్నవి, రెండవ స్థానంలో కె.అనూష, ఖమ్మంపల్లి పాఠశాలకు చెందిన భార్గవి, వైష్ణవిలు సంయుక్తంగా తృతీయ స్థానం పొందారు. తెలుగు మీడియంలో సిర్సన గండ్లకు చెందిన అస్మిత ప్రథమ స్థానం, మౌనిక ద్వితీయస్థానం, దుద్దెడపాఠశాలకు చెందిన అనుష్క తృతీయస్థానం పొందారు. అదేవిధంగా కుకునూరు పల్లి ఉన్నత పాఠశాలలో ఈ సందర్భంగా హెచ్‌ఎం సత్తయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి గణిత ప్రతిభా పరీక్షలు ప్రతి యేటా ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. కుకునూరుపల్లి ఇంగ్లీష్ మీడియం విద్యార్థి భానుప్రసాద్ మొదటి, ద్వితీయ స్థానం డి. కార్తీక్, చిన్నకిష్టాపూర్ పాఠశాల నుండి తృతీయ స్థానంలో ఆర్, కీర్తన, మంగోల్ పాఠశాల నుండి బి. అక్షత నిలిచారు. తెలుగు మీడియం నుడి తిప్పారం పాఠశాల నుండి ప్రథమ స్థానంలో బి.మనోజ్ కుమార్. కుకునూరుపల్లి పాఠశాల నుండి కయిరుద్దిన్ రెండవ స్థానం, మూడవ స్థానం సాదియా అంజుమ్ నిలించారు. కార్యక్రమంలో కొండపాక బాలికల ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయలు హారతి, కనకయ్య, రామస్వామి తదితులు పాల్గొన్నారు.

## 16న కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి

**కొండపాక, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త :** కార్మిక వ్యతిరేక విధానలు అవలంబిస్తు కార్పొరేటు వ్యవస్థలకు కొమ్ము కాస్తున్న బిజెపిని ప్రభుత్వన్ని తరిమి కొట్టాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య పిలుపు నిచ్చారు. శుక్రవారం కుకునూరుపల్లి తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డికి గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో సమ్మె నోటిసు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16వ తేదిన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టలను, 2022లో తెచ్చిన విద్యుత్ సవరణ చట్టన్ని, రైతు వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బర్మ కొమురయ్య, ఉమ్మడి మండలం అధ్యక్ష కార్యదర్శులు అరుట్ల నరి ్సంలు, జలిగామ ప్రభాకర్, నాయకులు సాయిలయ్య, సాయి కుమార్, రవికుమార్, నరహరి, పోచ్చయ్య, లక్ష్మణ్, లక్ష్మినర్సవ్వ, వెంకటవ్వ, బిక్షపతి, కనకయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం.. కాంగ్రెస్ ఏమిచేయదు

**-మేడ్చల్ గెలుపు ఉత్సాహంతో ఎంపీని కూడా గెలిపించాలి**
**-సొంత నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు: మల్లారెడ్డి**

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 2, ప్రభాతవార్త:** దశాబ్దాలపాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రజలకు ఏమిచేయలేదని గడచిన 9 సంవత్సరాలలో కేసీఆర్ నాయకత్వంలో విశేషమైన అభివృద్ధి జరిగిందని మేడ్చల్ శాసనసభ్యులు-మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కొర్రెములలోని చెరుకు బాలయ్య కన్వెన్షన్‌హాలులో శుక్రవారం ఘట్‌కేసర్ మండలం, ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీలు, బోడుప్పల్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌ల బీఆర్ఎస్ విజయోత్సవసభ (కృతజ్ఞత) నిర్వహించారు. ఈకార్యక్రమానికి బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్-మాజీ మంత్రి కెటి.రామారావు విచ్చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలపై ప్రజలకు తెలియజేసి వంద రోజుల్లో హామీలు నెరవేర్చకుంటే పోరాటం చేసి పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధిచెప్పాలన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ మేడ్చల్‌లోని 61 గ్రామపంచాయతీలు, 3 కార్పొరేషన్లు, 7 మున్సిపాలిటీలలో బీఆర్ఎస్‌పార్టీ బలంగా ఉందన్నారు. గతంలో పాలించిన ఎమ్మెల్యేలు ప్రజలకు ఏమి చేయలేదని, గత 14 సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న ఘట్‌కేసర్ రైల్వేవంతెనను పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. నారపల్లి-ఎదులాబాద్ రోడ్డు వేయిస్తున్నామని ఇంకా మున్సిపాలిటీల్లో ప్రత్యేక నిధులు ఇచ్చి సిసిరోడ్లు, డ్రైనేజీ నిర్మాణ: చేస్తున్నామని పేర్కొన్నారు. మల్లారెడ్డి, అరుంధతి ఆసుపత్రుల్లో ప్రజలకు ఉచితంగా వైద్యం అందిస్తున్నామని ఎప్పటికి ప్రజాసేవ చేయడానికి ముందుంటామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని గ్రామాల్లో అవసరమైన చోట్ల సీసీరోడ్లు, దేవాలయాలు, కులసంఘాల అభివృద్ధికి సొంత నిధులతో పనులు చేయిచామని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు ఎప్పటికి మరువలేరని కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే నిలదీయాలన్నారు. కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసు పెట్టిస్తే అడ్డుకుని అండగా ఉంటామని ఏలాంటి సందేహం వద్దని ధైర్యం చెప్పారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం నుంచి భద్రారెడ్డికి టికెట్ ఇస్తే భారీ మెజారిటీతో గెలిపిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డిలు మాట్లాడుతూ బీఆర్ఎస్ గెలుపుకు అందరూ కృషి చేయాలన్నారు. చౌదరిగూడ గ్రామ అధ్యక్షులు చింతపంటి లింగంయాదవ్ కెటిఆర్‌కు గొంగడి, తలరుమాలు బహుకరించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కార్పొరేషన్ల మేయర్లు జక్క వెంకట్‌రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, డిప్యూటి మేయర్లు కుర్ర శివకుమార్‌గౌడ్, కొత్త శ్రీలక్ష్మి, మున్సిపల్ చైర్‌పర ్సన్లు ముల్లి పావని జంగయ్యయాదవ్, బోయపల్లి కొండల్‌రెడ్డి, వైఎస్‌చైర్మన్లు పలుగుల మాధవరెడ్డి, నానావత్ రెడ్డియానాయక్, బీఆర్ఎస్‌పార్టీ కార్పొరేషన్ల అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, దర్గ దయాకర్‌రెడ్డి, మున్సిపల్, మండలాల అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, నాగులపల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, సర్పంచులు ఒరుగంటి వెంకటేశ్, బైరు రమాదేవి, నిరుడి గీత, కొంతం వెంకట్‌రెడ్డి, ఇంగూరి శివశంకర్, ఎంపిటిసిలు నిరుడి రామారావు, పులకంటి భాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, చిలూ ్కరి హేమలత, బండారి వసంత, బేతాల నర్సి ంగ్‌రావు, బెజ్జ ంకి హరిప్రసాద్‌రావు, మెట్టు బాల్‌రెడ్డి, సింగిరెడ్డి సాయిరెడ్డి, సుర్వీరవీందర్‌గౌడ్, ఆర్‌బిఎస్ జిల్లా సభ్యులు దొంకెన బిక్షపతిగౌడ్, సొసైటీ డైరక్టర్లు రేసు లక్ష్మారెడ్డి, చందుపట్ల ధర్మారెడ్డి, మాజీ వైఎస్ ఎంపిపి ఎదుగని క్రిష్ణమూర్తి, మాజీ సర్పంచులు బైరు రాములుగౌడ్, ఒరుగంటి కవిత, పెర్సీబాయి, స్టీవెన్, రాజేశ్, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సి ంగ్‌రావు, చిల్కూరి గోపాల్‌రెడ్డి, కీసరగుట్ట డైరక్టర్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, మాజీ డైరక్టర్ మహేంద్రాచారి, వార్డుసభ్యులు, ఉపపసర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు